గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 05-07-2022

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-07-05 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2022-07-06 | 2022-07-07 | 2022-07-08 | 2022-07-09 | 2022-07-10 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 10.0 | 10.0 | 3.0 | 3.0 | 3.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.4 | 32.6 | 33.6 | 33.8 | 33.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.4 | 24.2 | 24.9 | 25.2 | 25.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 74 | 78 | 68 | 66 | 66 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 60 | 55 | 50 | 52 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10.0 | 12.0 | 14.0 | 15.0 | 14.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 270 | 265 | 270 | 270 | 265 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 7 | 8 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-34 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం రాగి, కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు కిలో విత్తనానికి 2 గ్రా. కర్బెండజిమ్ (లేదా) 3 గ్రా. మాంకోజెబ్ తో కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

జూలై మొదటి వారం వర్షాధార వేరుశెనగ విత్తుటకు అనువైన సమయం. రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వర్షాధార వేరుశెనగ విత్తుటకు అనువైన సమయం. • వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టేబుకోనజోల్ 1 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • వేరుపురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా క్లోరిపైరిఫాస్ 6 మి.లీ. / కే.జి విత్తనానికి చొ.న. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి • తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు ఉండేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న లేక సజ్జ పంటలు విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు |
| వరి | • బోర్లు, బావులు క్రింద వరి ప్రధాన పొలంలో నాట్లు చేపడుతున్న రైతులు ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి. • సిఫారసు చేసిన ఎరువులు మూడవ వంతు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మొత్తాన్ని చివర దమ్ములో వేయాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. • వరి నాటిన తరువాత ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. దారులు తేయుతవలన పైరుకు గాలి, వెలుతురు తగిలి చీడ పీడల ఉధృతి తగ్గుతుంది. |
| జొన్న (జోవర్ / గ్రేట్ మిల్లెట్) | • జొన్న, సజ్జ మరియు కొర్ర వంటి చిరు ధాన్యపు పంటలలో మొలక దశలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొప్పున లింగాకర్షక ఎరలను అమర్చుకోవాలి |
| నువ్వులు | • మే నెలలో విత్తిన నువ్వు పంటలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలనుపయోగించి మొక్కకు మధ్య 15 సెం. ఉండేలా ఎక్కువగా ఉన్న మొక్కలను తీసివేయాలి. నేలలో తేమను బట్టి విత్తిన 30 రోజుల తరువాత కలుపు తీసుకుని ఎకరాకు 8 కిలోలు నత్రజనిని చొప్పున వేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |